

తెల్దేవర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోవింద్‌యాదవ్

## బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవింద్‌యాదవ్

చందంపేట, నవంబర్ 16 : బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏడుపుల గోవిందు యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని తెల్దేవర్‌పల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నాయకులు కేతావత్ లక్ష్మణ్‌నాయక్, కేతావత్ లక్ష్మణ్‌నాయక్, లాల్‌సింగ్, నాయక్, బోయపల్లి శ్రీను, కేతావత్ శంకర్‌నాయక్, శర్వనారాయణ, సర్పంచులు రవినాయక్, పాపానాయక్, దేవానాయక్, అర్జున్‌నాయక్, తరి గోవర్ధన్, సయ్యద్, వెంకటయ్య, గోవింద యాదవ్, ముత్తయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రకుమార్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం



కొమ్మేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్

దేవరకొండరూరల్, నవంబర్16: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపు కోసం వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ ముమ్మరం ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని కొమ్మేపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, వెంకటయ్య, పాపయ్య, వీరనారి, మహేష్, జహంగీర్, నిరంజన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేయాలి

- తహసీల్దార్ రాములు

చందంపేట, నవంబర్ 16: గ్రామ పంచాయతీలోని బూత్ కార్యాలయంలో బీఎల్ఓలు అందుబాటులో ఉండి ఓటర్లకు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయాలని తహసీల్దార్ రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో సుమారు 28వేల ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఓటర్ల ఓటరు జాబితా ప్రకారం స్లిప్‌లను ఆయా గ్రామాల బీఎల్ఓలకు అందజేసినట్లు చెప్పారు. గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఓటరు స్లిప్‌ల పంపిణీకి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాములునాయక్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నజీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడమ కాల్వకు నీటి విడుదల

నందికొండ, నవంబర్ 16: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాగునీటి అవసరాల కోసంఎడమ కాల్వకు 1000క్యూసెక్కులతో ఎన్నెస్పీ అధికారులు గురువారం నీటి విడుదలను ప్రారంభించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపడానికి నీటి విడుదల చేపట్టినట్లు తెలిపారు. రోజుకు 5 వేల క్యూసెక్కులతో 10రోజుల పాటు 5టీఎంసీల నీటిని విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల కొనసాగుతుందని పంట పొలాలకు నీటిని వినియోగించకూడదని ఎన్నెస్పీ అధికారులు సూచించారు.



ఎడమ కాల్వకు వెళ్తున్న నీళ్లు

# కాంగ్రెసోళ్లు చేసేదేమీలేదు

- బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి
- సీఎం కేసీఆర్ వస్తేనే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- మండలంలో ప్రచారానికి ఘన స్వాగతం పలికిన ప్రజలు



పడమటిపల్లిలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండరూరల్, నవంబర్16: ఎన్నికల వేళ కనిపించే కాంగ్రెసోళ్లను నమ్మవద్దని, వారు చేసేదేమీ లేదని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హెచ్చరించారు. మండలంలోని ఇద్దంపల్లి, ఎల్లారెడ్డిబావి, పొత్లావత్‌తండా' (పి), పొత్లావత్‌తండా (టి), పడమటిపల్లి, జిల్లపల్లి, తూర్పుపల్లి, సభావట్‌తండా, కొమ్మేపల్లి, కొండభీమనపల్లి, పెద్దతండా, శేరిపల్లి, రత్యతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు, గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ పదేండ్లలో కరెంటు, నీటి కష్టాలు తీరాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. పని చేసేవారిని గెలిపించి, ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. గ్రామాల్లో వీధుల వెంట తిరుగుతూ మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలుకరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే సీఎం కేసీఆర్ వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని చెప్పారు. కాంగ్రెసోళ్లు 60 ఏండ్లలో తెలంగాణను ఆగం చేసి ఇప్పుడు ఏంచేస్తారని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. కారు గుర్తు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు కేతావత్ బిల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్, వెంకటేశ్ గౌడ్, జెడ్పీటీసీ సలహాదారు మారుపాక సురేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, రమేష్‌నాయక్, ఎంపీటీసీ నూతనఘంటి సైదమ్మరఘు, సర్పంచ్‌లు విద్యావతి వెంకట్‌రెడ్డి, లోకసాని సరితాశ్రీనివాస్ రెడ్డి, దస్రూ పాల్గొన్నారు.

### మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

దేవరకొండ: మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 11వ వార్డులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే రాబోయే 14రోజుల పాటు నిరంతరంగా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేసి తిప్పికొట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలు, మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించే బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలు నీటి మూటలు అని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. రాష్ట్రం కోసం 14ఏండ్ల పాటు కొట్లాడి తెచ్చిన తెలంగాణను ఈ పదేండ్లలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ అభివృద్ధి పరుగులు ఆగకుండా ఉండాలంటే మళ్లీ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలు మాటలకే పరిమితమని విమర్శించారు. రైతుబంధు రూ.16వేలు, గ్యాస్ సిలిండర్ ధర రూ.400, సౌభాగ్యలక్ష్మి పథకంతో రూ.3వేలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండలో కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్, హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్అలీ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, కౌన్సిలర్ తస్కీన్ సుల్తానా, ఎర్ర కృష్ణజాంబవ్, వేముల రాజు, గాజుల అంజనేయులు, బొడ్డుపల్లి కృష్ణ, మైబెల్లి, సోఫీ తదితరులు ఉన్నారు.



పడమటిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



దేవరకొండ: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

# పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి

- దేవరకొండ ఖిల్లాపై మరో సారి గులాబీ జెండా ఎగురవేయాలి
- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రమార్
- దేవరకొండలో ఇంటింటి ప్రచారం



దేవరకొండలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 16: పేదల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 5, 19వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం అందించే పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. మున్సిపాలిటీలో అన్నిరంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటేయాలని ఆమె కోరారు. గతంలో రైతులు ఎరువులు, విత్తనాల కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకో చేసేవారని సీఎం కేసీఆర్ అధికారం చేపట్టిన అనంతరం ఎప్పుడు ధర్నాలు చేపట్టలేదని శ్యామల చెప్పారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. నియోజకవర్గంలో నాలుగో సారి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకు మార్‌కు కారు గుర్తుకు ఓటేసి దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగురవేయాలని, అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ నాయకులు నీల రవి కుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మి, పొట్ట మధు, యాదమ్మ, బాబా, జమీర్ మహిళలు తదితరులున్నారు.